అరుణతార

కథలు సంకలనం: 22

# ఊట

మరికొన్ని కథలు • 1997-98



తొలి ప్రచురణ : నవంబరు, 2016

ముఖచిత్రం : రాజు ఈపూరి

ప్రచురణ
**చరిత**
12-13-830/13/బి, ఫ్లాట్ నెం.103,
ఎస్.ఎస్.ఆర్. అపార్ట్‌మెంట్స్,
గోకుల్‌నగర్, తార్నాక,
సికింద్రాబాద్ - 500 017.
ఫోన్ : 9866559867

ప్రతులకు
నవోదయ బుక్‌హౌస్, హైదరాబాదు.
ఫోన్ : 040-24652387
అనేక బుక్‌స్టాల్, విజయవాడ.
ఫోన్ : 8977493465

***వెల రూ. 30/-***

*ముద్రణ*
చరిత ఇంప్రెషన్స్
హైదరాబాద్ - 500 020.

# కథల సూచిక...


| | | | |
|---|---|---|---|
| 1. | నింగిలో తారలు | - చిన్నోడు | 7 |
| 2. | మంగన్నకు శ్రీకాకుళ జోహార్లు | - సువర్ణముఖి | 10 |
| 3. | సామూహిక మరణం | - బమ్మిడి జగదీశ్వరరావు | 13 |
| 4. | ఇది కథ కాదు | - టి. పురుషోత్తం | 23 |
| 5. | సాలెగూడు | - పినాకపాణి | 31 |
| 6. | కృష్ణవేణి | - నల్లూరి రుక్మిణి | 56 |
| 7. | సొమ్మల గుంటలు | - బిడ్డిక రెంజిమ్ | 70 |
| 8. | ఊట | - ఉదయమిత్ర | 77 |
| 9. | డేగపాట | - మాక్సిమ్ గోర్కీ | 90 |

# నింగిలో తారలు

చిన్నోడు

నిండా పూచిన పొన్నాగ చెట్టు గాలికి లయబద్ధంగా ఊగుతోంది.

పనస, మామిడి ఆకు చిగుర్ల వాసన గుబాళిస్తోంది.

పొన్నాగ చెట్టు చివరి కొమ్మలో రెండు పావురాలు మాటాడుకుంటున్నాయి.

"ప్రియా! నీ స్నేహం అవిభాజ్యమైనది. నీ స్నేహం నా జీవితంలో కొత్త ఆశల్ని నింపింది" అంది మగపావురం.

"ష్... మాటాడకు ఇది డి.ఐ.జి. బంగళా, వరంగల్ జిల్లాలో స్నేహం గూర్చి మాటాడకు. మంచి స్నేహం నక్సలైట్లే చేస్తరని ఎన్‌కౌంటర్ చేస్తరు..." గుసగుసగా అంది ఆడపావురం.

బంగళాలోని గడియారం ఠంగ్ మని పదికొట్టింది.

బంగళాలో హఠాత్తుగా అలజడి

రయ్యి రయ్యిన పది జీబులు బంగళా లోపలికి వచ్చాయి. పావురాలు బిక్కు బిక్కున క్రింది వైపు చూశాయి. జీబుల్లోంచి దిగిన పోలీసులు నలుగురు యువకుల్ని మధ్య జీబునుండి దింపారు.

ఒకతని మొహం పీక్కుపోయింది. తల క్రిందికి వేలాడేసుకుని నిల్చున్నాడు. మిగతా ముగ్గురు యువకులు చావుకు సిద్ధపడే ఉన్నట్టుగా గంభీరంగా ఉన్నారు.

"లోపలికి పండిరా" అంటూ నలుగుర్నీ లోపల ఓ గదిలోకి తీసికెళ్ళారు.

జరగబోతోంది చూడాలని పావురాలు పొన్నాగ చెట్టునుండి మామిడి చెట్టుపై వాలాయి. ఒకరిద్దరు పోలీసులు పావురాల్ని అనుమానంగా చూశారు.

బక్కపల్చగా ఉన్న యువకుడిని అడిగాడు డి.ఐ.జి. –

"నీ పేరు"

"మురళీధర్"

"రామకృష్ణ, వెంకటరమణలు ఎక్కడున్నారో చెప్పు"

"నాకు తెలియదు"

"తెల్వదా రాస్కెల్" అంటూ తొడల మధ్య బలంగా తన్నాడు డి.ఐ.జి. – విలవిలలాడాడు మురళి.

"పోనీ ఏం చదువుతున్నవ్?"

"రీసెంట్లీ ఐ కంప్లీటెడ్ బిఎస్సీ"

"మీ పేర్లు చెప్పండిరా" మిగతా యిద్దరిని అడిగాడు.

"కీర్తి సంపత్, విశ్వనాథ్" మిగతా యిద్దరు సమాధానమిచ్చారు.

"మిగతావాళ్ళ అడ్రసులు చెప్పండిరా" డి.ఐ.జి.

"మాకు తెల్వదు"

"తెల్వదు బే... ఇప్పుడు తెలుస్తది" అంటూ ఆఫీసు లోపలికి నడిచాడు డి.ఐ.జి.

ముగ్గురు ఒకరి కళ్ళలోకి ఒకరు చూసుకున్నారు. వారి కళ్ళల్లో అనేకానేక అవ్యక్త రాగాలు "మిత్రుల్లారా ఇక సెలవ్... ఎన్నో కలలు కన్నాం... కలిసి తిరిగాం కలిసి ఆడాం... కలిసి పాడాం... ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి ఉద్యమ సముద్రంలో నదీ పాయలుగా మనం కలిశాం కదా! మన చిరునామా పోరాట పొత్తిళ్ళు అయినందుకు సంతోషంగా ఉంది... బహుశా మనం ఇతర మిత్రులకి జ్ఞాపకాలుగా మిగిలిపోతామేమో" అన్న భావనలు వారి కళ్ళలో తొణికిసలాడాయి.

డి.ఐ.జి. ఆజ్ఞతో బలిష్ఠమైన దేహంతో ఉన్న పోలీసులు ముగ్గురు యువకులపై పడ్డారు.

మధ్య మధ్యలో ఎస్.ఐ.లు, సి.ఐ.లు తన్నడం, గుద్దడం చేస్తూనే ఉన్నారు.

సున్నితంగా పెరిగిన ముగ్గురు విద్యార్థులు ఎదురు తిరుగుతూ చాలా కష్టంగా భరిస్తున్నారు...

"ఏమిటీ కథ? తలకిందికేసిన వాడిని ఎవరూ కొట్టట్లేదు."

# సామూహిక మరణం

*బమ్మిడి జగదీశ్వరరావు*

"ఓల్నా బుజ్జిముండో... ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటో..." అని – ఛీప్ లిక్కరు అని – ఛీప్ లిక్కరు సీసాను ముద్దులాడేడు నాయుడు. ఇండియా మేడ్ ఫారిన్ లిక్కరే అయినా ఛీప్ మినిస్టరుగారు పెట్టినందున దాని పేరు "ఛీప్ లిక్కరు" గానే నాయ్డుకి తెలుసు. అతగోడు దాని బిరడాను తీసాడు. బుసబుస మని ఛీప్ లిక్కరు పొంగలేదు, కాని నాయుడుగోరి నరాల్లో రక్తం బుసబుసమని పొంగి తలతలకెర్లి పోయింది!

శాస్త్రిగోరి నాలుక ఆరిపోయి, టపటపామని కిందికీ పైకి కప్ప నాలుకలా కొట్టుకుంది. రెడ్డిగోరి నాలుకా జివ్వుమనిలాగి బిగుసుకుపోయింది. రావుగోరికయితే ఒళ్ళంతా రోమాలు నిక్కబొడుచుకు నిలుచున్నాయి.

సీసా మత్తు బరువుతో సిగ్గుపడింది.

మాంసం మంగళవాయిద్యంలా ముక్కుపుటాల్ని ఎడాపెడా వాయించేస్తోంది. రోజూ వున్న దాహమే అయినా ఆ నలుగురికీ శోభనం రాత్రినాటి కొత్త పెళ్ళికొడుకుల్లా మాసెడ్డ గాబరాగా వుంది. సీసాల్లోది గ్లాసుల్లోకి వలికిందాక ఆగడం చాలా చాలా కష్టమయిపోయింది. అంత కష్టాన్నీ భరించి నలుగురూ ఎనిమిది బుక్కళ్ళు ఎత్తి పట్టేసారు, అలుపు తీర్చుకోవడానికి ఆగారు.

"అబ్బా... " అంటూ త్రేన్చుతూ మూసిన కళ్ళు తెరవలేదు శాస్త్రిగోరు, పైగా విషం మింగుతున్నట్టు ముఖం పెట్టారు.

అది చూసిన నాయుడుగోరు "ఏటండోయ్ఁ... శాత్రిగోరూ... చిన్నప్పుడు మీరు కాకరాకు పసర తాగలేదా? వేపాకు సేదు ముద్దలు మింగింది దేనికి? సొంటిగొమ్ము మిరియాల కషాయం తాగింది దేనికి? అలగిదయిపోతావేటి నున్నగ..." అని మరో బుక్కెడు మింగాడు.

"ఇది గరళం..." శాస్త్రి గోరికి పలకడం కష్టమయింది.

"శివుడు గరళం మింగి కంఠంలో వుంచుకున్నాడు" అన్నారు రెడ్డిగోరు.

"మనం కడుపులో వుంచుతున్నాం..." అన్నారు రావుగోరు.

"అది లోక కల్యాణం... ఇది మన కళ్యాణం..." శాస్త్రిగోరు అనీసి మాంసం ముక్క నంజుకున్నారు. సేఫ్‌సైడ్‌గా జంతిక నమిలారు.

"మీ ఆవిడ బహు చక్కగా వండిందోయ్ నాయుడ్లా మాంసం..." మెచ్చుకోలుగా మళ్ళీ శాస్త్రిగోరే అన్నారు. నిజమేనని రెడ్డిగోరూ రావుగోరూ మెచ్చీసి కున్నారు. ఎదురుగా పెళ్ళం లేకపోవడం వల్ల – మెచ్చుకున్నా పెద్ద నష్టం లేదని అనుకున్నారు నాయుడుగోరు. ఈ పంక్షనూ డెకరేషనూ చూడలేక ఈసురోమంటుందనీసే అన్నీ అమిర్చిపెట్టాక పెళ్ళాన్ని పొరుగూరు కన్నోరింటికి పంపేసాడు.

మొదటి రౌండు పూర్తయింది!

నాలుగు క్వార్టర్లతో ఫుల్ నిల్ అయింది. తాగేక తింటే బావుంటుందని, రుచి పెరుగుతుందని మాంసపు ముక్కల్ని పొదుపుగా తింటున్నారంతా.

"నాయుడూ నువ్వు సడెన్‌గా తాగడం మానేస్తే చచ్చిపోవూ...?" రెడ్డిగోరు నవ్వుతూ అడిగారు.

"నువ్వేటి? నీనేటి? ... ఎవరయినా అంతే..." నాయుడుగోరు నమ్మకంగా చెప్పారు.

"మనలాంటి వాళ్ళు... ఒక్కసారిగా తాగడం మానేస్తే హఠాత్తుగా చచ్చిపోతామనే పాపం గవర్నమెంటు అంచెలంచెలుగా నిషేధం ఎత్తేసి సారా అందిస్తోంది..." రావుగోరు మెచ్చుకోలుగా అన్నారు.

నాయుడుగోరికి రావలసిందానికన్నా ఎక్కువే కోపమొచ్చింది. పట్టలేక పోయి... "మనమంటే ఎవరం?... ఎవరం?" అరుస్తూ గుండెలు బాదుకున్నారు.

"భారతీయులం..." శాస్త్రిగోరి మాటకి నాయుడుగోరికి తల తీస్సి మొలేసినట్టు గుంది.

# సాలెగూడు

పినాకపాణి

జనంముందు గట్టిగా మాట్లాడిందనేగాని, అంతా వెళ్ళిపోయాక వాకిట్లో కుప్పకూలిపోయింది. జయమ్మకు ఆకాశం విరుచుకుపడ్డట్టుగా ఉంది. లోకమంతా వేలెత్తి తనవైపే అసహ్యంగా చూపిస్తున్నట్టుగా ఉంది.

నరాలు చిట్లిపోయేలా ఏడిస్తే బాగుండు... కాని గొంతు పెగలడం లేదు. దుఃఖం ఎన్నేండ్ల పొరలకిందో... ఎక్కడ... ఆమెకు తెలియని చోట గట్టకట్టుక పోయింది. మొండిగా, రాక్షసిగా నోరుమీదేసుకొని బతికిన దానికి కనురెప్పలు ఎట్లా తడవుతాయనుకొంది.

పళ్ళెంలో అన్నం మీద ఈగలు ముసురుతున్నాయి.

చీకటిపడగానే యింత తిని పడుకుందామనుకొంది. పొద్దటినుండి ఎరువు ట్రాక్టరు వెంట ఒక్కదిగ వళ్ళు హూనమైంది. కడుపు కాలుతూ ఉంటే అన్నం కూర చేసింది. స్నానం చేసి వచ్చి పళ్ళెంలోకి వడ్డించుకొంది.

అన్నం కలుపుకుంటుంటే మద్దిలేటి వచ్చాడు. రావడం రావడమే నోరు పట్టని తిట్లు లంకించుకున్నాడు.

పళ్ళెం కింద పెట్టి జయమ్మ బైటికొచ్చింది.

ఊరంతా వెన్నెల్లో వెలిగి పోతోంది. వచ్చిపోయే జనాలు యింటి ముందు జమయ్యారు. చుట్టుపక్కల యిండ్లవాళ్ళు వాకిళ్ళ దగ్గర నిలబడి, మంచాల్లో లేచి కూచోని ఆలకిస్తున్నారు. పిల్లలు ఆటలు మానేసి నిలబడిపోయారు.

మద్దిలేటికి పదిహేడేళ్ళ వయసుంటుంది.

ఎర్రగా... బుర్రగా రెడ్డిగారి పిల్లోని మాదిరి ఉంటాడు. మీసకట్టు యవ్వనాన్ని చూపిస్తుంటుంది. తాగివచ్చినవాడికంటే పెడసరంగా తల్లి అని కూడా చూడకుండా తిట్లకు దిగాడు.

జయమ్మ బైటికి వచ్చి కొడుకును... చుట్టు పక్కల ఉన్న వాళ్ళందరినీ చూసింది. మాట్లాడకుండా ఎంగిలిచేత్తో అట్లాగే నిలబడింది. మద్దిలేటి తగ్గిందే లేదు.

ఒకరిద్దరు వచ్చి సర్దిచెప్పబోయారు.

"నోరు మూసుకోండహాఁ... మీకేం తెలుచ్చాది నా కడుపుల బాద, ఈ దొంగలంజ కడుపున పుట్టిన పాపానికి తలెత్తుకుని తిరగలేక పోతుండా..." అని కసిరికొట్టాడు.

జయమ్మకు అవే మాటలు చెవుల్లో మారు మోగుతున్నాయి.

వొకటి కాదు... రెండు కాదు వాడన్నది. నడిబజార్లో కన్నతల్లిని పట్టుకొని... నోరెట్లా వచ్చిందో... నలుగురూ చూస్తున్నప్పుడు బింకంగా నిలబడింది.

"పోరా, నువ్వెవడివి నాకు చెప్పనీక, నా యిష్టం నాది, నేనెవుల్లకాడయినా పండుకొంటే నీదేంది. అసలు నా యింటికాడికొస్తే నరికి సంపుతా" అని తెగించి చెప్పింది.

వొకర్ని మించి వొకరు తిట్టుకుంటూ ఉంటే, యిక ఆ మాటలు వినలేక "నీకు పున్నెముంటుంది... అవతలికి పోరా..." అని ఒక ధర్మాత్ముడు మద్దిలేటిని బలవంతంగా లాక్కుపోయాడు.

మద్దిలేటి అతని చేతుల్లోంచి తప్పించుకొని జయమ్మ మీదికి రంకెలేశాడు.

సివంగి అవతారమెత్తిన జయమ్మ ఆవేశం పట్టలేకపోయింది. మద్దిలేటిని లాక్కుపోతుంటే మీదికి వెళ్ళి దుమ్మెత్తిపోసింది. జుట్టుముడి ఊడిపోయి, వెన్నెల నీడలో ఆమె ముఖం... ఆకారం, దానికి తోడు ఖంగుమనే గొంతు... కొడుకు ముఖంలో చేతులు పెట్టి తిప్పి తిప్పి సాపించింది. మద్దిలేటి నాలుగిండ్లు దాటిపోయిన గూడ ఉరికెత్తుకుంటూ పోయి ఛీత్కారంగా ఉమ్మేసి వచ్చింది.

రాళ్ళూ గుండ్లూ దులపరించినట్టున్న వాతావరణం కాసేపటికి చల్లబడింది. ఎక్కడివాళ్ళక్కడ సర్దుకున్నారు.

కానీ జయమ్మ మనసుకు సర్దిచెప్పుకోలేక పోతోంది. తనన్న ప్రతిమాటను

# కృష్ణవేణి

నల్లూరి రుక్మిణి

జూలై నెల, వర్షాకాలం, మబ్బుగా వుంది. ఉదయం నుండి ఒకటే తుప్పర. నేలంతా చిత్తడి చిత్తడిగా వుంది. ఇటువంటప్పుడు ప్రయాణమంటేనే విసుగు. అయినా కృష్ణ ఎలా వుందోనన్న ఆతృతతో బయలుదేరింది పద్మ.

కృష్ణను గురించి ప్రేమతో జాలిగా ఆలోచిస్తూ కొందరి నెందుకట్లా జీవితం పరీక్షిస్తుందోననుకోసాగింది.

కృష్ణవేణి ఎరుపు, తెలుపు కలిసిన ఛాయ. శరీరం ఎల్లవేళలా మెరుస్తున్నట్లే వుంటుంది. వంటిరంగుకు తగ్గట్టు నల్లటి జుట్టు, పెద్దకళ్ళూనూ.

పద్మ వెళ్ళేటప్పటికే వాతావరణంవల్లో, మరిదేనివల్లోకాని పగటిపూట గొంతువరకు దుప్పటి నిండా కప్పుకొని, ఎటో చూస్తూ పడుకోనుంది కృష్ణ. ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. మొహమంతా కందిపోయినట్లుంది.

అలకిడి విని తిరిగి చూసింది.

ఓ క్షణం చూసి, ఆశ్చర్యంతో మంచం మీద నుండి చటుక్కునలేచింది.

కృష్ణ ఉత్తరం చూసి వెంటనే ప్రయాణమవడం వల్ల ముందుగా వస్తున్నానని ఉత్తరం రాసే వీలు కలగలేదు పద్మకు.

కృష్ణ ఉత్తరంలోని నిరాశా, ఉద్రేకం పద్మను నిలవనీయలేదు.

కృష్ణవేణి, పద్మలది ఒకే ఊరు. చిన్నప్పటి నుండి కలిసి చదువుకున్నారు. కృష్ణ నాన్నకు ఓమాదిరి పొలం, పుట్రా వుండేవి. ఆడపిల్లలకి చాకలి పద్దు చూసే

చదువుంటే చాలని ఆయన నమ్మకం. ఎనిమిదో తరగతి చదువుతుండగానే పెద్దమనిషయిందని స్కూలు మాన్పించారు. చదువు మానివేశాక ఐదారు నెలల్లోనే పెండ్లయింది.

కృష్ణ పెళ్ళి ఊళ్ళో సంచలనమే. పల్లెటూరు కావడంతో అంతా కొన్నాళ్ళ పాటు విచిత్రంగా చెప్పుకున్నారు. అప్పటికింకా నీతి, నిజాయితీ మీద నడిచేది ఊరు. మోసగించడం, అన్యాయం చెయ్యడం పాపం అనే నమ్మకాలతో వుండే ఆ వూరి జనానికి ఇది ఎనిమిదో వింతయింది.

మేనమామ సాంబశివరావుకు, కృష్ణవేణికి వయసులో తేడా వుంది. అప్పటికే సాంబయ్య ఆడపిల్లలకు సైగలు చేసేదాకా వచ్చాడని బంధువుల్లో చెప్పుకునేవారు. డిగ్రీ సగంలో మానేసి వచ్చిన సాంబయ్యకు, పెండ్లి చేసుకునే పని తప్ప మరోటి కనబడలేదు. కృష్ణవేణి చిన్నదనీ, తాను చేసుకోనని కూడా చెప్పివేశాడు తన అక్కయ్యతో.

కాని కృష్ణ తల్లి అలివేలమ్మకు ఇంకా ఆశవుండేది. పుట్టినింటితో బంధం తెగిపోతుందేమోనని ఆమె భయం. అలివేలమ్మ తండ్రికి డబ్బు కాపీనం. కూతురు బిడ్డయితే కట్నం రాదని బయటి సంబంధం కుదుర్చుకున్నాడు. పైగా కొడుకు వద్దంటున్నాడనే వంక ఎలాగూ వుంది. అన్నీ కుదుర్చుకుని ముహూర్తాలు కూడా పెట్టుకున్నారు.

ఈ మాటవిన్న అలివేలమ్మ కూడూ, నీళ్ళూ మానివేసింది.

భార్య ఏడుపు చూడలేక శేషయ్య ఏదోఒకటి చెయ్యాలని నిశ్చయించుకున్నాడు.

శేషయ్య అన్నదమ్ములు కుటుంబాలు వేరుపడినా, మాట మంచీ కలబోసుకునేవారు. బావమరిది పెళ్ళి, అది తెలిసిన దగ్గర నుండి భార్య బాధపడటం అన్నదమ్ములను పిలిచి చెప్పేడు. ఎలాగైనా ఈ కార్యం జరగందే అది వూరుకునేట్టు లేదన్నాడు.

అలివేలు, సాంబయ్య అక్కాతమ్ముళ్లు. నూతలపాడు దగ్గర మైనంపాడు. చీమకుర్తికి ఇటు దేవరపాలెం ఎంతదూరమో, మైనంపాడూ అంతే దూరం. అంతా అరగంట ప్రయాణం.

బస్సు సౌకర్యాలు సరిగా లేని రోజుల్లో బస్సుకు వెళ్ళేడబ్బు కూడా కళ్ళచూడని రోజుల్లో పెళ్ళి సంబంధాలు కాలినడకకు అందుబాటులో వుండేటట్టు చేసేవారు. అందుకే పెళ్లి సంబంధాలు చూడటానికి ఈ రోజుల్లోలా డబ్బు

# ఊట

ఉదయమిత్ర

లారీడ్రైవరు సిగరెట్ పొగను నింపాదిగ వొదులుతూ, చీటికీమాటికీ అటెటో చూస్తున్నాడు. బహుశా ఎవరో నాయకుడి కోసమనుకుంటాను. నేను లారీని పట్టేసినందుకు, అతని ముఖాన ఏ కోశాన "ఫికరు" కనబడలేదు. ఇదంతా మామూలే అన్నట్టుగా దిగి, నాకు "నమస్తే" చెప్పి టీ తాగడంలో నిమగ్నుడయ్యాడు.

వొచ్చే పొయ్యే వాహనాలతో రోడ్డంతా బిజీగా ఉంది. పట్టేసిన ఇసుకలారీ లోంచి, దిగినట్టి ప్యాసింజర్లు తలో రకంగా మాటాడుకుంటూ, మరో వాహనం కోసం అసహనంగా ఎదురు చూస్తున్నారు. సుమారుగ పది, పన్నెండుమంది దాకా ఉంటారు వాళ్లు. అంతా లేబరుక్లాసులాగే ఉన్నారు. ఇసుక లారీలు బోల్తాపడి, జనం మరణించడం ఇక్కడ సాధారణ విషయం. అయినా సరే! ఇంతమంది ప్యాసింజర్లు ఎప్పట్లాగే ఇసుక లారీలు ఆశ్రయించడం నాకే ఆశ్చర్యంగా ఉంది.

బతుకే ఒక జీవన్మరణ సమస్య అయినచోట ప్రయాణమూ ఒక జీవన్మరణ సమస్య గావడం మామూలే గదా!

డ్రైవర్‌కు గావల్సిన వాళ్లు ఇంకా రానట్టున్నారు. వాడు, పక్కనే క్లీనర్‌తో మాటాడుతూ, మధ్య మధ్యన జోకులేస్తున్నట్టున్నాడు. హోటల్లోని రేడియోలోంచి, ఓ అర్థంలేని పాటేదో వొస్తోంది.

నేనివేమీ పట్టనట్టుగా ఇసుక లారీకి సంబంధించిన "పోలీసు రిపోర్టు"

తయారుజేస్తున్నాను. నా పక్కనే ఉన్న వి.ఏ.ఓ. వెంకటేశం అయిష్టంగానే అయినా నాకు సహకరిస్తున్నాడు.

ఎందుకోగాని, వీళ్ల గుంపులో నేనేదో ఒంటరిగా పోరాటం చేస్తోన్న ఫీలింగ్.

దూరాన నేను పట్టేసిన ఇసుకలారీ మాత్రం సన్నజీవాల్ని మింగిన కొండ చిలువలాగ రెస్టు తీసుకుంటోంది.

ఈ పోలీసులు ఎప్పుడొస్తారో ఏమో!

✠ ✠ ✠

చెట్టుకానుకుని కాస్సేపు కళ్లు మూసుకున్నా. చుట్టూ పొలాల్లోంచి చల్లగాలి మొఖాన్ని ప్రేమగా నిమురుతుంది.

ఎంత ప్రయత్నిద్దామన్నా మర్చిపోలేకున్నాను. నాకు పదే పదే అదే దృశ్యం వెంటాడుతోంది.

నిన్నటి రోజున నేనొస్తున్న బస్సు మధ్యలో చెడిపోవడంతో, చచ్చీచెడి రెండు గంటలు ఆలస్యంగా ఆఫీసుకు బిక్కు బిక్కుమంటూ చేరుకున్నాను.

ఆఫీసులో పెద్ద గందరగోళమేదో జరుగుతోంది. బయటా, లోపలా చాలా మంది రైతులు కర్రల్తో ఆఫీసును ముట్టడించినట్టున్నారు. అందరి ముఖాల్లోనూ ఏదో అలజడి. కొందరు మాట్లాడుతున్నారు, కొందరు గట్టిగా కేకలు పెడ్తున్నారు. మొత్తంమీద ఏదో గొడవ జరుగుతున్నట్టుగా ఉంది.

ఎట్లాగో సందు చేసుకుని, ఎం.ఆర్.ఒ. చేంబర్‌లోకి వెళ్లగలిగేను. ఆ తొక్కిసలాటలో, గందరగోళంలో లోపల ఏం జరుగుతోందో వెంటనే అర్థం గాలేదు.

కాస్త స్థిమితపడేసరికి, నాకక్కడ ఒక వింత దృశ్యం కనబడింది. ఒక్క క్షణం ఆశ్చర్యపడి, దానివైపే చూస్తుండిపోయాను.

అక్కడ ఎం.ఆర్.ఒ. టేబిల్ మీద ఎవరివో ఎముకలు, పుర్రెలూ పర్చి ఉన్నాయ్! ఏదయినా హత్యకు సంబంధించిన గొడవేమో, మళ్లా ఎక్కడ ఇన్వెస్టిగేషన్ చేయాలో ఏమో అనుకుంటూ అసహనంగా కుర్చీలో కూలబడ్డా.

ఎం.ఆర్.ఒ.కి చెమటలు పట్టి ఉన్నాయ్. పెదాలు తడారిపోయాయి. ఏదో ఓడిపోయిన ముఖం వేలాడేసుకున్నట్టుగా ఉన్నాడు.

"ఏమిటివి సార్ ఇవన్నీ?" అడిగాడు.

"క్యాబోలూ... ఏ సబ్ రేతీ లారీవాలోంకా కామ్‌హై. సబ్‌కా సబ్ లుచ్చే, లఫంగే బన్‌గయే. (ఏం చెప్పనూ? ఇదంతా ఇసుక లారీల వాళ్ల పని. అందరికి

# డేగపాట

## మాక్సిమ్ గోర్కీ

అనంతమైన సముద్రం, తీరరేఖను తీరికగా రాచుకుంటూ, దూరాన నిశ్చలంగా నిద్రిస్తూ, యింద్రనీలపు వెన్నెల కాంతిలో మునిగిపోయి వుంది సముద్రం. మెత్తగా, వెండిలాగా మెరిసిపోయే సముద్రం దిఙ్మండలం వద్ద దక్షిణాకాశపు నీలిమలో లీనమైపోయి గాఢంగా నిద్రిస్తున్నది. ఆకాశంలో తనలాగే నిశ్చలంగా నిలిచి, నక్షత్రాల బంగారు ముగ్గుకు అరచాటు ముసుగు వేస్తున్న పల్చని దూదిపింజల మేఘాల వలిపాన్ని ప్రతిబింబిస్తున్నది సముద్రం. విశ్రాంతి యెరగని తరంగాలు అలవోకగా ఒడ్డును తాకుతూ చెప్పే గుసగుసలను వినడానికి ఆకాశం సముద్రం మీదికి వంగినట్లుంది.

గాలికి వంకరపోయిన చెట్లతో ఆచ్ఛాదితమైన పర్వతాలు తమ శిలా విషమ శిఖరాలను పైన ఆకాశపు మరుభూమిలోకి నిటారుగా చాచుకుని వున్నాయి. దక్షిణాది నిశాంధకారపు వెచ్చని ఆలింగనంలో పర్వత శిఖరాల విషమతలాలు తమ కరుకుదనం కోల్పోయి సమతల రూపం సమకూర్చుకున్నాయి.

పర్వతాలు గంభీర ధ్యానముద్రలో వున్నాయి. వాటి నల్లని నీడలు తోసుకొని వచ్చే ఆకుపచ్చ తరంగాలను బంధించే వస్త్రాల లాగున్నాయి, సముద్రపు పోటును నిలువరించదలచుకొన్నట్లు, నిరంతరమైన నీటి గలగలనూ, నురుగు నిట్టూర్పునూ నోరు మూయించదలచుకొన్నట్లు – ఆ ధ్వనులన్నీ భంగపరుస్తున్నాయి. ఆ ప్రకృతిని ముంచేసిన అసంవేద్య నిశ్శబ్దాన్ని; పర్వత శిఖరాల వెనుకనుండి యింకా బయటికి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Arunatara+Kathalu+Volume+2
2**

* * *